www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 28 డిసెంబర్ 2023
5
చిత్తూరు

8వ రోజు ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె

ఖాళీ గిన్నెలు, గరిటెలు మోగిస్తూ నిరసన

కలెక్టరేట్ ముందు నిరసన వ్యక్తం చేస్తున్న సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సమస్యల పరిష్కారం కోసం సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగుల చేపట్టిన సమ్మె బుధవారానికి 8వ రోజుకు చేరుకుంది. జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు బుధవారం ఖాళీ ప్లేటు, గరిటతో శబ్దం చేస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలు గడిచిన విద్యాశాఖలో పనిచేసే సమగ్ర శిక్ష ఉద్యోగులను పట్టించుకోకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. విద్యా కార్యక్రమాలు నిర్వహించడంలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు కీలకపాత్ర వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కష్టజీవుల సమస్యలను పట్టించుకోవడం లేదని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు ధైర్యంగా ఐక్యంగా పోరాడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహావరించకుండా కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే వీరి పోరాటానికి అన్ని ప్రజాసంఘాలు మద్దతు కూడగడతామని తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘ నాయకులు శ్రీనివాసులు వేలాయుధం నారాయణ లతోపాటు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

- ఓట్లు అడిగారు.. హామీలు మరిచారు..
- సమస్యలు పట్టించుకోవాలని ఎమ్మెల్యేలకు అంగన్వాడీల వినతులు

3న కలెక్టరేట్ ముట్టడి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

ఎన్నికల ముందు అంగన్వాడీల జీతాలు పెంచుతామని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి హామీ ఇచ్చి ఐదేళ్ళు గడిచిపోయింది.. నేడు జీతాలు పెంచమంటే పెడచెవిన పెడుతున్నారు.. మీరైనా మీ నాయకుడికి చెప్పి న్యాయం చేయాలంటూ సమ్మెలో ఉన్న అంగన్వాడీలు జిల్లాలోని ఎంఎల్ఏల నివాసాల వద్ద నిరసన వ్యక్తం చేసి వినతిపత్రాలను అందజేశారు.

చిత్తూరు ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు అంగన్వాడీలొస్తున్నారని ఉదయాన్నే అందుబాటు లేకుండా వెళ్లిపోయారు. దీంతో చిత్తూరు లక్ష్మీనగర్ కాలనీలోని ఎంఎల్ఏ నివాసం వద్ద బైఠాయించిన అంగన్వాడీలు ఎంఎల్ఏ సతీమణికి వినతిపత్రం అందించారు. సాయంత్రం ఇంటికి చేరిన ఎంఎల్ఏను కలిసి మరోమారు అంగన్వాడీలు వినతిపత్రం అందించారు. అలాగే చిత్తూరు - బెంగళూరు జాతీయ రహదారి సమీపంలోని పూతలపట్టు ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎంఎల్ఏ ఎంఎస్ బాబుకు అంగన్వాడీ వర్కర్స్ అండర్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి షకీల, నాయకురాలు మమత, 200మందికి పైగా అంగన్వాడీలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంగన్వాడీల సమస్యలను అడిగి తెలుసుకుని వారికి అండగా ఉంటానని హామీ ఇవ్వడంతో పాటు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అలాగే జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో అంగన్వాడీలు ప్రజాప్రతినిధుల ఇండ్లు, కార్యాలయాల వద్ద తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలంటూ ఆందోళనలు చేస్తూ వినతిపత్రాలను సమర్పించారు. ప్రజాప్రతినిధుల ఇండ్ల వద్ద నిరసన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు, సహాయకులు వేలాదిగా పాల్గొన్నారు. చిత్తూరులో సిఐటియు, ఏఐటియూసీ నాయకులు వాడ గంగరాజు, నాగరాజులు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం వ్యవహరించిన తీరు దుర్మార్గమన్నారు. చర్చలకు పిలిచి నాయకులను అవమానించడం సరైనది కాదన్నారు. వేతనాలు పెంచే ప్రసక్తే లేదని చెప్పడాన్ని తీవ్రంగా ఖండించారు. గ్రాట్యుటీ విషయంలో కోర్టుకు వెళ్ళండి అని చెప్పడం సిగ్గుచేటు అని, కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా కోర్టుకు వెళ్ళమని చెప్పడం బాధ్యతారాహిత్యం అన్నారు. చర్చల సందర్భంగా మంత్రులు మీ సమస్యలను ఇలాగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లలేదని చెప్పడం చూస్తే మోసం అని తెలిపారు. గత 16 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా లక్షమంది మహిళలు రోడ్లమీద అలమటిస్తుంటే సీఎం దష్టికి తీసుకెళ్లలేదని చెప్పడం ఇంకా సమయం కావాలని కోరడం ఏమిటని ప్రశ్నించారు. ఆలస్యం చేసిన సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని జనవరి 3న కలెక్టరేట్ల ముట్టడిని భారీఎత్తున నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కారం చేస్తే తప్ప లేని పక్షంలో భవిష్యత్తులో జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు, అంగన్వాడీ సంఘం జిల్లా నాయకులు సుజని, సుభాషిని, బుజ్జి, ప్రభావతి, సిఐటియు నాయకులు బాలసుబ్రమణ్యం, ఏఐటీయూసీ నాయకులు రమాదేవి, గోపీనాథ్, మనీ పాల్గొన్నారు.

చిత్తూరు ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులుకు వినతి చేస్తున్న అంగన్వాడీలు, పూతలపట్టు ఎంఎల్ఏ ఎంఎస్ బాబుకు వినతి చేస్తున్న అంగన్వాడీలు

చిత్తూరు ఎంఎల్ఏ నివాసం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీలు, నాయకులు

పలమనేరు: తమ సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ఇంటిని అంగన్వాడీలు ముట్టడించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే కార్యాలయంలోని సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గిరిధర్ గుప్తా, ఓబులురాజు, సుబ్రహ్మణ్యం, డివి. మునిరత్నం, శాంతి, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు విఆర్.జ్యోతి, ఏఐటియుసి నాయకులు శాంతి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గత 16 రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోక పోగా చర్చలు పిలిచి అవమానించడం బాధాకరమన్నారు. జనవరి 3వతేదీన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో అంగన్వాడీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వీరితోపాటు ఐద్వా జిల్లా కార్యదర్శి భువనేశ్వరి, కెవిపిఎస్ నాయకులు ఈశ్వర్, అంగన్వాడీలు పాల్గొన్నారు

కుప్పం: అనుకున్నది సాధించేంత వరకు ఆందోళన ఆపేది లేదని అంగన్వాడీ ఉద్యోగులు తేల్చి చెప్పారు. కుప్పం మండల అంగన్వాడీలు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ భరత్ క్యాంప్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు తమ న్యాయమైన కోరికలు నెరవేర్చాలి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్సీ వ్యక్తిగత కార్యదర్శికి వినతిపత్రాన్ని అందజేశారు. అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి టిడిపి కార్యాలయానికి చేరుకుని కుప్పం శాసనసభ్యులు నారా చంద్రబాబు నాయుడు తరపున అందుబాటులో ఉన్న స్థానిక టిడిపి నాయకులకు సైతం వినతిపత్రాలను అందజేశారు.

పలమనేరులో ఎమ్మెల్యే ఇంటి ఎదుట నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు, కుప్పంలో ఎమ్మెల్సీ భరత్ క్యాంపు కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళుతూ..

సత్తా చాటిన చిత్తూరు కుర్రోడు

- **ఇంటర్నేషనల్ దివ్యాంగుల టి20 క్రికెట్ సిరీస్‌లో**
- **నేపాల్ పై భారత్ ఘనవిజయం**
- **జట్టులో కీలకంగా వ్యవహరించిన ఎస్ఆర్ పురం యువకుడు**
- **బసవిరెడ్డిపల్లిలో సంబరాలు**

ప్రజాశక్తి- ఎస్ఆర్ పురం

దివ్యాంగుల ఇంటర్నేషనల్ టి20 క్రికెట్ సిరీస్‌లో నేపాల్ దేశంపై భారత్ ఘన విజయం సాధించింది. దివ్యాంగుల క్రికెట్ పోటీలలో చిత్తూరు కుర్రోడు ఎస్ఆర్ పురం యువకుడు కొత్తపల్లిగణేష్ కీలకంగా వ్యవహరించి సత్తా చాటాడు. బుధవారం ఉత్తరప్రదేశ్ ఆగ్రాలో జరిగిన దివ్యాంగుల ఇంటర్నేషనల్ టి20 క్రికెట్ సిరిస్ నేపాల్ ఇండియాకి జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన నేపాల్ జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి 128 పరుగులు చేసింది. 129 పరుగులు లక్ష్యంగా బరిలోకి దిగిన ఇండియా 16 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 132 పరుగులు చేసి ఇండియా ఘనవిజయం సాధించింది. ఇండియా ఘన విజయం సాధించడంతో చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎస్ఆర్ పురం మండలం తయ్యూరు గ్రామపంచాయతీ 50 బసవిరెడ్డిపల్లి లో ఇండియా తరపున మొట్టమొదటిసారిగా క్రికెట్ ఆడుతున్న గణేష్ స్వగ్రామంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా గణేష్ తండ్రి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర, దేశస్థాయిలో ఎదిగి దివ్యాంగుల క్రికెట్ పోటీలలో పాల్గొని ఆడడం అందులోనూ తొలి విజయం ఇండియా సాధించడంతో తల్లి అమర, తండ్రి సుబ్రమణ్యం, అన్న వదినలు హరిప్రసాద్ లతా కుటుంబ సభ్యులతో కలిసి స్వీట్లు పంచి ఆనందాన్ని వ్యక్తపరిచారు.

భారత్ ఘన విజయం సాధించడంతో జాతీయ పతాకం చేతబట్టి ఆనందం వ్యక్తం చేస్తున్న గణేష్, ఆనందంలో గణేష్ కుటుంబ సభ్యులు

అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

రూ.30 లక్షల బంగారు ఆభరణాలు స్వాధీనం

అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్టును చూపుతున్న జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాత్రి వేళల్లో ఇళ్లు, బ్యాంకులల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఆరుగురు మోస్ట్ వాంటెడ్ అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసిన వారి నుంచి రూ.30లక్షలు విలుగల 520 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు కార్లు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ వై.రిషాంత్ రెడ్డి తెలిపారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం ఉదయం అందిన సమాచారం మేరకు ముద్దాయిలను పలమనేరు - గంగవరం ఫ్లైఓవర్ దగ్గర అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ ముద్దాయిల పైన మన రాష్ట్రంతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో కూడా పలు కేసులున్నట్లు జిల్లా తెలిపారు. డిఎస్పి ఎన్.సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో జిల్లాలోని పుంగనూరు, సదుం, గంగవరం, రామకుప్పంలో రాత్రి సమయంలో జరిగిన దొంగతనాలను ఛేదించే క్రమంలో పలమనేరు డి.ఎస్పీ పోలీసులను 4 బందాలుగా ఏర్పరిచి ఇతర రాష్ట్రాలైన కర్ణాటక, కేరళ, తమిళనాడు అంతటా విచారణ జరిపినట్లు తెలిపారు. సదరు ముద్దాయిలు ఇళ్ళలోనే కాకుండా బ్యాంకు దోపిడిలు కూడా చేసేవారని పేర్కొన్నారు. వీరిని పుంగనూరు ఎస్ఐ సుకుమార్ సిబ్బందితో కలిసి పలమనేరు - గంగవరం ఫ్లైఓవర్ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. అరెస్టు అయిన వారు రమేష్, గోవిందరాజు, శ్రీనివాసులను, గవియప్ప, గణేష్, అశ్వత్ నారాయణగా గుర్తించారు. వీరి వద్ద నుంచి రూ.30లక్షలు విలువ గల 520 గ్రాముల బంగారు ఆభరణాలను రూ.5లక్షలు విలువ గల రెండు కార్లను స్వాధీనం చేసుకున్నారు.

రిజిస్ట్రార్ ఆఫీసులో మహిళ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి- కుప్పం: పట్టణంలోని రిజిస్ట్రారు కార్యాలయంలో శాంతిపురం మండలం చిన్నూరు గ్రామానికి చెందిన రత్నమ్మ అనే మహిళ ఆత్మహత్యకు యత్నించిన సంఘటన స్థానికంగా కలవరం రేపింది. ఈ సందర్భంగా బాధిత మహిళ మాట్లాడుతూ కుప్పం పట్టణం పైబాట ప్రాంతానికి చెందిన శివరాం ప్రసాద్‌తో పెద్దలు ఏడు సంవత్సరాలకు ముందు తనకు వివాహం చేశారని తెలిపారు. వీరికి ఇద్దరు సంతానం ఉన్నారని, కుటుంబకలహాల కారణంగా గత కొంతకాలంగా వేరుగా ఉన్నట్టు తెలిపారు. ఈ క్రమంలో తన భర్త వేరొక వివాహం చేసుకొని తనకు తన పిల్లలకు అన్యాయం చేశారని వాపోయారు. అంతేకాక భర్తకు ఉన్న ఆస్తిని తన రెండవ భార్య పేరున మార్పు చేయడానికి ప్రయత్నం చేశారని, విషయం తెలిసి కుప్పం రిజిస్ట్రారు కార్యాలయానికి చేరుకున్న తను సదరు ఆస్తి రిజిస్ట్రేషన్ చేస్తే ఆత్మహత్య చేసుకుంటానంటూ ఆత్మహత్య ప్రయత్నం చేసినట్టు తెలిపారు. తనకు తన పిల్లలకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న మహిళ

నేటి నుంచి కుప్పంలో చంద్రబాబు పర్యటన

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం నియోజకవర్గ శాసనసభ్యులు నారా చంద్రబాబు నాయుడు నేటి నుంచి మూడు రోజులపాటు పర్యటించనున్నట్టు తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తెలియజేశారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమ కేసులో బెయిల్‌పై విడుదలైన చంద్రబాబు మొట్టమొదటిసారిగా కుప్పంలో పర్యటించనున్నారని తెలిపారు. ఇందులో భాగంగా గురువారం నాడు హైదరాబాదు నుండి విమానమార్గంలో బయలుదేరి ఉదయం 11గంటల ప్రాంతంలో బెంగళూరు విమానాశ్రయానికి చేరుకోనున్నట్టు తెలిపారు. అక్కడి నుండి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి బెంగళూరు నగరంలో చికిత్స పొందుతున్న టిడిపి నాయకుడు త్రిలోక్ నాయుడును పరామర్శించనున్నట్టు తెలిపారు. అనంతరం బెంగళూరు నగరంలో వైట్‌ఫీల్డ్ ప్రాంతంలో బెంగళూరు తెలుగుదేశం ఫోరం ఏర్పాటు చేసిన సమావేశంలో హాజరుకానున్నట్లు తెలిపారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి కుప్పం నియోజకవర్గం గుడుపల్లి మండలానికి చేరుకోనున్నట్టు తెలిపారు. గుడుపల్లి మండల కేంద్రంలో బహిరంగ సభ అనంతరం కుప్పం పార్టీ కార్యాలయానికి చేరుకుని అక్కడి నుండి ఆయన వ్యక్తిగత కార్యదర్శి మనోహర్‌ను కలిసి పరామర్శించనున్నారు. అనంతరం స్థానిక రహదారులు, భవనాలశాఖ అతిధి గహంలో రాత్రి బస చేయనున్నారు. రెండవ రోజు 29వ తేదీ ఉదయం స్థానికుల నుండి వినతిపత్రాలను అందుకోవడంతో ప్రారంభించనున్న ఆయన కార్యక్రమం నియోజకవర్గ పరిధిలోని శాంతిపురం మండల కేంద్రంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. తదనంతరం రామకుప్పం మండలం పోలీస్‌స్టేషన్ సర్కిల్‌కు చేరుకుని ప్రజలను ఉద్దేశించి బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్కడి నుంచి కుప్పం చేరుకుని స్థానిక ఎంఎం మహల్, బిసిఎన్ గ్రాండ్ ఇన్‌లలో నాలుగు మండలాలకు చెందిన టిడిపి, జనసేన నాయకులతో ముఖాముఖి సమావేశం కానున్నరన్నారు. సదరు సమావేశాల అనంతరం తిరిగి రహదారులు, భవనాలశాఖ అతిధి గహంలో బసచేయునున్నట్లు తెలిపారు. 30వ తేదీ మూడవరోజు స్థానికుల నుండి వినతిపత్రాలు అందుకోవడంతో ప్రారంభించి గుడుపల్లి మండల పరిధిలోని కురుబ కమ్యూనిటీ భవనానికి చేరుకోనున్నట్టు తెలిపారు. అక్కడ ప్రజలను ఉద్దేశించి బహిరంగసభ నిర్వహించడంతోపాటు కనకదాస విగ్రహావిష్కరణను చేయనున్నట్టు తెలిపారు. అనంతరం కుప్పం పట్టణంలోని అన్న క్యాంటీన్‌కు చేరుకుని స్వయంగా చంద్రబాబు పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. అక్కడినుండి పట్టణంలోని కొత్తపేటలో వెలసియున్న పెద్దపల్లి గంగమాంబ అమ్మవారిని దర్శించుకుని, అలాగే అక్కడికి దగ్గర్లోని మసీదులో దువ్వ నిర్వహించనున్నట్టు తెలిపారు. తదనంతరం మండల పరిధిలోని మల్లానూరు గ్రామానికి చేరుకుని బహిరంగసభలో పాల్గొన్నట్లు తెలిపారు. అక్కడి నుండి బయలుదేరి రోడ్డు మార్గంలో బెంగళూరు విమానాశ్రయానికి చేరుకుని విమానంలో హైదరాబాదుకు చేరుకోవడంతో ఆయన యాత్ర ముగుస్తుందని తెలిపారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

బాబు పర్యటనను విజయవంతం చేయండి..

గుడుపల్లి: మండలంలో నేడు టిడిపి జాతీయ అధ్యక్షులు, కుప్పం ఎమ్మెల్యే చంద్రబాబు పర్యటన జరుగుతున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు టిఎం. బాబు నాయుడు బుధవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడిపల్లి మండలంలో మధ్యాహ్నం 2గంటల ప్రాంతంలో చంద్రబాబు నాయుడు భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అర్హులందరికీ ఇంటి పట్టాలు మంజూరు

6లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి : కలెక్టర్



జర్నలిస్టులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అక్రెడిటేషన్ కలిగిన జర్నలిస్టులలో అర్హులందరికీ ఇంటిపట్టాలు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు ఇంటిపట్టాల మంజూరుకు సంబంధించి జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా సచివాలయం నుండి డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, చిత్తూరు ఆర్డిఓ చిన్నయ్య, జిల్లా లాండ్స్ అండ్ సర్వే సహాయ సంచాలకులు గౌస్ భాష, డిఐపిఆర్ఓ బి.పద్మజ, చిత్తూరు, గుడిపాల తహసీల్దార్లు మురళీమోహన్, రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ 2023 సంవత్సరంలో అక్రిడిటేషన్ కార్డు కలిగిన అర్హులైన జర్నలిస్టులకు ఇంటి పట్టాల మంజూరుకు ప్రభుత్వం జీవో నంబర్ 535ను జారీ చేసిందని, చిత్తూరు జిల్లాకు ఆన్‌లైన్ ద్వారా ఇప్పటి వరకు 195 దరఖాస్తులు అందాయని, అర్హులైన జర్నలిస్టులకు ఇంటిపట్టాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జీవోలో పేర్కొన్న నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డు పొందిన జర్నలిస్టుల వివరాలను, కనీసం 5 సంవత్సరాలు జర్నలిస్టుగా వారి వత్తి అనుభవాన్ని సమాచార పౌర సంబంధాలశాఖ కమిషనర్ వారి కార్యాలయ అధికారులు పరిశీలించిన అనంతరం ప్రాథమికంగా ధవీకరించి ఇప్పటివరకు 195మంది జర్నలిస్టుల జాబితా జిల్లాకు అందిందన్నారు. తదుపరి వెరిఫికేషన్ ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తిచేస్తామని స్పష్టం చేశారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఛైర్‌పర్సన్, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ముగ్గురు జర్నలిస్టులు సభ్యులుగా, డిఐపిఆర్ఓ కన్వీనర్ జిల్లాస్థాయి హౌసింగ్ కమిటీ ఏర్పాటు అయ్యిందని తెలిపారు. ఈ కమిటీ జిల్లాలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు గుర్తించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభించిందని తెలిపారు. 2024 జనవరి 6వ తేదీతో ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు గడువు ముగుస్తున్నందున జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులందరూ ఇళ్లస్థలాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. కమిటీ సమావేశం అనంతరం చిత్తూరు ప్రెస్‌క్లబ్ సెక్రెటరీ అశోక్ కుమార్, సభ్యులు, పాత్రికేయులు ఇంటిపట్టాల మంజూరుకు సంబంధించిన అంశాలను కమిటీ దష్టికి తీసుకువచ్చారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి..

డీఈవో కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ధర్నా

డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ యుటిఎఫ్ నేతృత్వంలో ఉపాధ్యాయులు బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందంటూ యుటిఎఫ్ నాయకులు ప్రభుత్వతీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమశేఖర్‌నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులు దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిఆర్‌సి డిఏ ఆరియర్స్‌ను వెంటనే చెల్లించాలని, పిఎఫ్ ఎపిజిఎల్ఐ రుణాలను మంజురు చేయాలని, ఏండ్ల తరబడీ పెండింగ్‌లో ఉన్న పెన్షన్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మెడికల్ రియంబర్మెంట్ బిల్లులు, సరెండర్ లీవులు ఎన్‌క్యాష్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్నట్లు చెప్పారు. యుటిఎఫ్ నాయకులు సుధాకర్ రెడ్డి, రెహనాబేగం, రెడ్డప్పనాయుడు, ఎస్సీ భాషా, ఏకాంబరం, సరిత, పార్థసారధి, గణేష్ కుమార్, పంటపల్లి సురేష్, 9 మండలాల పరిధిలో ఉన్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు పరిశీలిస్తాం

తిర్కరించిన, తొలగించిన ఓట్లు కలెక్టర్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చు: డిఆర్ఓ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్ : డిసెంబర్ 9వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్న క్లైమ్‌లకు సంబంధించి క్షేత్రస్థాయిలో జనవరి 12వ తేదీ వరకు విచారణ జరుగుతుందని, పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతుల మీద దష్టి కేంద్రీకరించడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్ అన్నారు. బుధవారం ఉదయం జిల్లా రెవెన్యూ అధికారి సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ డిసెంబర్ 9వరకు వచ్చిన క్లైమ్‌లకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన 12వ తేదీ వరకు జరుగుతుందని ఓటర్ల తుది జాబితా జనవరి 22న విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 1762 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మౌలిక వసతులకు సంబంధించి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం వారు ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందన్నారు. అదేవిధంగా రాజకీయ పార్టీల వారు కూడా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు పరిశీలించవచ్చునని అన్నారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు లేదా తీసివేతలకు సంబంధించి ఎటువంటి అనుమానాలు ఉన్న జిల్లా కలెక్టర్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చునని డిఆర్ఓ తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పరదేశి, సిపిఎం నుంచి గంగరాజు, ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి లోకేష్ రెడ్డి, సూపరింటెండెంట్ బ్యులా తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఓ

పారిశుధ్య కార్మికుల హాజరు తనిఖీ

పారిశుధ్య కార్మికుల హాజరును తనిఖీ చేస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక పరిధిలో కొంగారెడ్డిపల్లి మస్టర్ కేంద్రంలో పారిశుధ్య కార్మికుల హాజరును నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మస్టర్ కేంద్రంలో 6, 9, 10, 11 వార్డులకు సంబంధించిన పారిశుధ్య కార్మికుల హాజరు నమోదు, విధులకు హాజరైన పారిశుధ్య కార్మికులు, రిజిస్టర్లో నమోదైన వివరాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు. సీడీఎంఏ ఆదేశాల మేరకు మస్టర్‌కేంద్రాల వద్ద కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణపై అధికారులు, వార్డు పారిశుధ్య, పర్యావరణ కార్యదర్శులతో సమీక్షించారు. పారిశుధ్య పనుల నిర్వహణ విషయంలో నిర్లక్ష్యం వద్దన్నారు. ప్రధాన రహదారులు, వీధులు శుభ్రంగా ఉంచాలని, ప్రతి ఇంటి నుంచి తడి, పొడి వ్యర్థాలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. కాలువల్లో పూడికతీత పనులను క్రమం తప్పకుండా జరగాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

'ఉపాధి'లో అవకతవకలకు తావులేదు..

పిడి గంగాభవాని

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు తావు లేకుండా విధులు చేపట్టాలని పిడి గంగాభవాని అన్నారు. బుధవారం మండల 17వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం మండల పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2022-23వ ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఉపాధి హామీ పనులలో భాగంగా 2709 పనులకు గాను 6 కోట్ల 77లక్షల రూపాయలు, పంచాయతీరాజ్ పనులకు సంబంధించి 48 పనులకు గాను 3 కోట్ల 90లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, పంచాయతీరాజ్ నాలుగు పనులకు సంబంధించి రికార్డు ఇవ్వలేదని తెలిపారు. ఉపాధి హామీకి సంబంధించి 4400 రూపాయలు అపరాధ రుసుం వైయస్సార్ హౌసింగ్‌లో కూలీలకు అదనంగా 27 వేల రూపాయలు చెల్లించిన డబ్బులు రికవరీ చేయమని ఆదేశించినట్లు తెలిపారు. విజిలెన్స్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, ఏపీడి నీలిమ, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పి.రామచంద్రారెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్, ఎంపీపీ అమరావతి, మండల కో ఆప్షన్ మెంబర్ ఫిరోజ్ అహ్మద్, ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి, పిఆర్ఏఈ గురవారెడ్డి, ఏపీఓ కిరణ్ కుమార్, ఈసీ గణేష్, టిఏలు, ఎఫ్ఏలు, సిఓడబ్ల్యులు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా.. విద్యాదానం మిన్న..

ప్రజాశక్తి- సోమల: సమాజంలో అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదని ఎంఈఓ శివరత్నమ్మ అన్నారు. ఇరికిపెంట పంచాయతీ వడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల అభివద్ధికి మూడు తరగతి గదుల వరండాలకు ఇనుప గ్రిల్స్ విరాళంగా అందించి తన దాతత్వాన్ని చాటుకున్న లక్ష్మీప్రసాద్‌కు ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దాత లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ తన తల్లిదండ్రులు కీర్తిశేషులు అయిన పగడాల కష్ణమూర్తి, రాజమ్మ దంపతులు ఇదే పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి ఎంతోమందికి విద్యాదానాన్ని అందజేశారని వారి జ్ఞాపకార్థం పాఠశాలలోని మూడు తరగతి గదులకు రెండు లక్షల రూపాయల విలువ చేసే ఇనుప గ్రిల్స్ అందజేయడం జరిగిందని భవిష్యత్తులో పాఠశాల అభివద్ధికి విద్యార్థుల చదువుల కోసం మరింత సహాయ సహకారాలు అందజేసేందుకు కషి చేస్తానని అన్నారు. ఎంఈఓ శ్రీరాములు, దాత కుటుంబ సభ్యులు మహాలక్ష్మి, వెంకటేష్, గిరిజ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

టిటిడి ఇళ్ల ప్రొసీడింగ్స్‌పై జగన్ బొమ్మ దేనికి : సిఐటియు



TIRUMALA TIRUPATI DEVASTHANAMS
TIRUPATI, ANDHRA PRADESH.

Office of the Executive Officer,
T.T. Devasthanams, Tirupati.
Date.28-12-2023

Roc.No.TTD-24021(80)/2/2021 WO-SEC

"PROCEEDINGS"

Sub: TTD - Allotment of House Plots to Employees Under "OWN YOUR HOUSE SCHEME" at Padiredu Aranyam Village, Vadamalapeta Mandal, Tirupati District – Orders – Issued – Regarding.

Read: 1. G.O.Ms. No.43, Revenue (Assignment-I) Dept., Dated.24-01-2019.
2. TTD Board Res.No.296, Dated.05-09-2023.
3. Note Orders of the Executive Officer, TTD, Dated.08-09-2023.

ORDER :

In pursuance of the policy of T.T. Devasthanams to provide Housing to

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులకు అందిస్తున్న ఇంటి స్థలాల ప్రొసీడింగ్స్‌పై ఒకవైపున టిటిడి ఎంబ్లంతో కూడిన వెంకటేశ్వర స్వామి బొమ్మ, మరోవైపున జగన్మోహన్ రెడ్డి బొమ్మను పెట్టి ప్రొసీడింగ్స్ ఇవ్వడం అభ్యంతరకరమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. టీటీడీ ఉద్యోగులకు ఇచ్చే ఇళ్ల స్థలాల ప్రొసీడింగ్స్ లోను రాజకీయ పార్టీ నేతల బొమ్మలను ప్రచురించడం తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలో ఇదే మొదటిసారి అని వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ప్రచార పిచ్చికి ఇది పరాకాష్టగా ఆయన అభివర్ణించారు. ఇప్పటివరకు సైన్ బోర్డులు, వైఎస్ఆర్ కిట్లు, జగనన్న విద్యా దీవెన, జగనన్న పథకాలకు తన ఫోటోను తగిలించి సంబరపడిపోతున్న ముఖ్యమంత్రి ఆఖరుకు తిరుమల వెంకటేశ్వర స్వామితో సమానంగా తన ఫోటోను ముద్రించి ఇవ్వడం భక్తుల మనోభావాలతో చెలగాట మాడటమేనని ఆయన అన్నారు. తక్షణం ప్రొసీడింగ్స్ పై ఫోటోలను తీసి వేయాలని టిటిడి యాజమాన్యానికి ఆయన సూచించారు.

యువతను క్రీడల్లో ప్రోత్సాహించేందుకే..

క్రీడాకారులను అభినందించిన జెడ్పి సీఈఒ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

ఆడుదాం.. ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా పివికెఎన్ డిగ్రీకాలేజీ మైదానంలో జరుగుతున్న చిత్తూరు పట్టణ 16వ వార్డు దుర్గానగర్ సచివాలయం క్రీడాకారుల పోటీలను సందర్శించి చిత్తూరు జెడ్‌పి సీఈవో పి.ప్రభాకర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు. వీరివెంట డిఎస్‌డిఓ బాలాజీ, డిఎల్‌డిఓ రవికుమార్ పాల్గొన్నారు.

చిత్తూరులో..

కార్వేటినగరం: యువతను క్రీడల్లో ప్రోత్సాహించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆడుదాం..ఆంధ్ర క్రీడాపోటీలను నిర్వహిస్తున్నారని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొటార్వేడులో సర్పంచ్ శీలారాణి ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహించారు. గోపిశెట్టిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం బెలూన్లు ఎగరవేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. మాజీ కన్వీనర్ ధనంజయవర్మ, సురేష్, అంకయ్య, ఎంపీడీవో మోహన్ మురళీ, ప్రత్యేక అధికారి త్రిశూల్, వీఆర్‌ఓ బాబురెడ్డి, కార్యదర్శి వాణి, శేషాద్రి పాల్గొన్నారు.

వెదురుకుప్పం: కొమరగుంట సచివాలయ పరిధిలో జరిగిన ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలలో క్రికెట్ టోర్నమెంట్‌లో ఫైనల్లో బుధవారం గోవిందవారిపల్లి టీం విన్నర్‌గా గెలుపొందింది. గోవిందవారిపల్లి క్రికెట్ టీంకు స్థానిక సర్పంచ్ ద్రాక్షాయిని సురేష్, ఎంపీటీసీ ముని చంద్రారెడ్డి, డిడిఓ కుమార్, సచివాలయ కన్వీనర్ జగదీశ్ రెడ్డిలు ట్రోఫీని బహుకరించి అభినందించారు

గంగాధరనెల్లూరు: ప్రతిఒక్కరు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీదేవి పిలుపునిచ్చారు. ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గంగాధరనెల్లూరు మండలంలో బుధవారం పెద్దకాల్వ పంచాయతీ చెర్లోపల్లి, గంగాధరనెల్లూరు హైస్కూల్ వద్ద జరుగుతున్న క్రీడాపోటీలను ఈడీ శ్రీదేవి తనిఖీ చేశారు. ఇన్చార్జ్ ఎంపీడీవో సుధాకర్, మండల వైస్‌ఎంపీపీ హరిబాబు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఏకాంబరం, ఎంఈఓలు ఆంజినేయులుశెట్టి, గుణశేఖర్ రెడ్డి, ఈవోపీఆర్డీ రాఘవేంద్రరాజు, పీడీ పాండ్యన్ పాల్గొన్నారు.

సోమల: ఆరోగ్యానికి, మానసికోల్సానికీ క్రీడలు ఎంతో ఉపకరిస్తాయని పలమనేరు ఆర్డీవో మనోజ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆటస్థలంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర క్రీడపోటీల కార్యక్రమానికి ఆయన విచ్చేసి క్రీడాకారులతో పరిచయాలు చేసుకొని క్రికెట్ ఆటను ఆడి ప్రారంభించారు. సర్పంచ్ భాషా మసూద్, తహశీల్దార్ శ్యాం ప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో నాగరాజు, పంచాయతీ కార్యదర్శి జయశంకర్ పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో..

జీడీ నెల్లూరులో.

సోమలలో..

బోయకొండ గంగమ్మకు మకర తోరణం విరాళం

ప్రజాశక్తి- చౌడేపల్లి: ప్రముఖ శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో అమ్మవారికి పోదాక వెండి మకర తోరణాన్ని విరాళంగా సంజీవ్ అనే భక్తుడు అందించారు. బుధవారం ఆలయ చైర్మన్ నాగరాజు రెడ్డి, ఈవో చంద్రమౌళిల సమక్షంలో బెంగళూరుకు చెందిన ఎస్.సంజీవ్ అనే భక్తుడు రూ.12లక్షల విలువ చేసే వెండి మకర తోరణాన్ని విరాళంగా అందించారు. దాతతో పాటు అతని కుటుంబ సభ్యులను సాదరంగా ఆహ్వానించి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించారు.

వెండి మకర తోరణంను అందిస్తున్న దాతలు

మండల యువత ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఢిల్లీబాబు రెడ్డి

ప్రజాశక్తి- కార్వేటినగరం: కార్వేటినగరం మండల యువత ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఢిల్లీబాబు రెడ్డిని నియమిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ థామస్ బుధవారం నియమక పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా ఢిల్లీ బాబురెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తానని, అదేవిధంగా డాక్టర్ థామస్ విజయం కోసం కషి చేస్తానని పేర్కొన్నారు. ఢిల్లీబాబురెడ్డి నియమకంపై టిడిపి నాయకులు చెంగల్రాయల్, రాజేంద్ర రెడ్డి, రవియాదవ్, సందని హర్షం వ్యక్తం చేశారు.



నియమక పత్రాన్ని అందిస్తున్న డాక్టర్ థామస్

ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి- సోమల

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అందజేస్తున్న పథకాలపై సంఘమిత్రలు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి సంఘసభ్యులకు తెలియజేయాలని రాష్ట్ర వైసీపీ కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు. బుధవారం స్త్రీశక్తి భవన్లో సంఘమిత్రలతో సమీక్ష సమావేశాన్ని మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, వెలుగు అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న ఉద్దేశంతో బ్యాంకు రుణాలను అందజేస్తూ వారి అభివద్ధిని కోరుకుంటూ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అందజేయడం జరుగుతుందని వీటన్నిటినీ సంఘమిత్రలు అవగాహన చేసుకుని సంఘసభ్యులకు తెలిపి ప్రభుత్వ పథకాల ముఖ్య ఉద్దేశాన్ని అవగాహన కల్పించాలని కోరారు. ఏపీఎం శివ మాట్లాడుతూ కార్యాలయంలో సిబ్బంది కొరత ఉన్న మండలాన్ని ప్రగతిపథంలో నిలబెట్టేందుకు తమ వంతు ప్రయత్నం తాను చేస్తున్నామని ఇందుకు సంఘమిత్రలు కూడా సహకారం అందిస్తూ తోడ్పాటు అందిస్తున్నారని అన్నారు. మండలంలో1106 మహిళా సంఘాలు, 41 గ్రామ సంఘాలు ఉన్నాయని నలుగురు సిసిలతో చేయాల్సిన పనిని ఇద్దరు సీసీలతో నెట్టుకొస్తున్నామని దీనిని అర్థం చేసుకొని సహకారం అందించాలని సంఘమిత్రలను కోరారు. రుణాల మంజూరు, సభ్యులకు సంబంధించిన వివరాలను ఆన్లైన్ చేయడం తదితర పనులు ఆలస్యం అయినప్పుడు సంఘ సభ్యులు ప్రజాప్రతినిలకు ఫిర్యాదు చేస్తున్నారని కార్యాలయంలో పరిస్థితిని అర్థం చేసుకొని సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరయ్య ఏఎంసి చైర్మన్లు నాగేశ్వరరావు మోహన్ వైస్ ఎంపీపీ ప్రభాకర్, సీసీలు నరసింహులు, గంగోజి, మండల సమైక్య అధ్యక్షులు రెడ్డమ్మ, సంఘమిత్రలు పాల్గొన్నారు.

ప్రతి రైతు భూ రికార్డులు పరిశీలించుకోవాలి

డిప్యూటీ కలెక్టర్ శివరాజ్

ప్రజాశక్తి- బంగారుపాళ్యం

ప్రతి రైతు భూమి రికార్డులను పరిశీలించుకోవాలని డిప్యూటీకలెక్టర్ శివరాజ్ అన్నారు. బుధవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో డీకేటి భూముల పరిశీలన కార్యక్రమం ఇన్చార్జి తహశీల్దార్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పట్టా భూములను సెటిల్మెంటు భూములుగా మార్చేందుకు పనులు చేపడుతున్నదని, పట్టా భూములను ప్రతి రైతు మార్పు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

'చంద్రబాబు పాలనతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యం'

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు : చంద్రబాబు నాయుడు పాలనతోనే రాష్ట్ర సమగ్రాభివద్ధి సాధ్యమని జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి కష్ణమ నాయుడు, నియోజకవర్గ టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నియాజ్‌అలీ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తూగుండ్రం పంచాయతీ ఆవలకొండ గ్రామంలోని పలు వీధుల్లో బాబుతోనే భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి వెళ్ళి ప్రజలకు అందజేశారు. గంగాధర నెల్లూరులో టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం అంటూ ప్రచారం నిర్వహించారు. మైనార్టీ సీనియర్ నాయకులు దిల్లు, ముర్తుజా, పెరోజ్ అల్లి, అలి అబ్బాస్, అతేహర్‌అలి పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: ఆంధ్రప్రదేశ్‌ను నట్టేటముంచిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని పూతలపట్టు నియోజకవర్గం తెలుగుదేశం ఇంచార్జ్ మురళీమోహన్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి నమ్మినవారిని నట్టేట ముంచేయడంలో గొప్పవాడని విమర్శించారు. రాబోవు ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పి చంద్రబాబు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునేందుకు పనిచేయాలన్నారు. మండల ప్రధాన కార్యదర్శి జనార్ధన్‌గౌడ్, సర్పంచ్ కోక ప్రకాష్ నాయుడు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయుడు, సూరి నాయుడు, రవి, బాలయ్య, చిరంజీవి పాల్గొన్నారు.

దారి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: కడపనత్తం గ్రామ పెద్దచెరువు ఆయకట్టు పరిధిలో ఉన్న వ్యవసాయ పొలాలకు వెళ్లే దారిని కుప్పన్న కుటుంబీకులు జెసిపిలతో ఉన్న దారిని చదును చేసి రైతులను పొలాలకు వెళ్లనీకుండా అడ్డుకున్నారు. దీంతో గ్రామస్తులు తహశీల్దార్ కార్యాలయం చేరుకొని రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలని తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించి తహశీల్దార్ సర్వేర్, వీఆర్వో, రెవెన్యూ సిబ్బంది పిలిపించి వ్యవసాయ పొలాలకు వెళ్లే రహదారులు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో గ్రామసర్వే మధు, వీఆర్వో మల్లప్ప సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలకు నచ్చజెప్పి సర్వే నిర్వహించి పొలాలకు రైతులు వెళ్లేలా సరిహద్దులు చూపించి సమస్యను పరిష్కరించారు.

సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి- సోమల: విద్యార్థులు పాఠశాలస్థాయి నుండి సేవాభావాన్ని అలవర్చుకుని పది మందికి సేవ చేయాలని నంజంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుసుమాంబ అన్నారు. నంజంపేట గ్రామానికి చెంది పాఠశాలలో చదివి విదేశాలలో స్థిరపడి పాఠశాల అభివద్ధికి ఎంతో నిధులు కేటాయించి సేవాభావాన్ని నిర్వర్తించిన శ్రీకాంత్ రెడ్డి ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. బుధవారం ఆయన జన్మదినోత్సవాన్ని విద్యార్థుల, ఉపాధ్యాయ బందం, పూర్వవిద్యార్థుల సంఘం నడుమ జరుపుకున్నారు.

కుష్టువ్యాధి నివారణపై అవగాహన

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి

మండల పరిధిలోని తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం కుష్టు వ్యాధి నివారణపై ఆశా వర్కర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ గ్రామపరిధిలో ఉన్న ఆశాలు సర్వే నిర్వహించి తెల్ల, గోధుమ, రాగి రంగు మచ్చలు, స్పర్శలేని కండలు వంటివి ఉన్నవారిని గుర్తించినట్లయితే వారికి ప్రభుత్వం ఆసుపత్రిలో సరైన పరీక్షలు, వైద్యం నిర్వహించాలని సూచించారు. అలాగే వారికి కుష్టువ్యాధి అని నిర్ధారణ అయితే వారికి ఆరు నెలల పాటు ఉచితంగా మందులను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. గ్రామాల్లో సర్వే సమయంలో ఆశాలు కుష్టు నివారణకు తీసుకోవల్సిన చర్యలు ప్రజలకు వివరించాలని సూచించారు.

శక్తి భక్తులకు ఉచిత బస్సు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గురజాల జగన్‌మోహన్ ఆధ్వర్యంలో చిత్తూరు నియోజకవర్గంలో ఓంశక్తి మాలధారులకు మేల్‌మరత్తురు వెళ్లేందుకు నేటి నుంచి ఉచితంగా నిరంతరాయంగా బస్సులు నడపబడుతున్నట్లు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచితంగా చీరలు పంపిణి చేశారు.

యుటిఎఫ్ డైరీ ఆవిష్కరణ

యుటిఎఫ్ డైరీని ఆవిష్కరిస్తున్న డీఈవో

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావు చేతులమీదుగా బుధవారం స్థానిక డీఈవో కార్యాలయంలో యుటిఎఫ్ 2024 డైరీ క్యాలెండర్, జీవో బుక్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జివి రమణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సోమశేఖర్ నాయుడు, ఎన్.మణిగండన్, నాయకులు పి.సుధాకర్‌రెడ్డి, ఎస్.రెహనా బేగం, ప్రసన్న కుమార్, రెడ్డప్ప నాయుడు, కష్ణమూర్తి, ఏకాంబరం, పి.సురేష్, ఎం.పార్థసారథి, కె.గణేష్ కుమార్, సీపీ ప్రకాష్, ఎస్‌పి బాషా, పిసి.బాబు, టి.బాలాజీ పాల్గొన్నారు. ఉపాధ్యాయుల చేతిలో కరదీపికగా యుటిఎఫ్ డైరీ, అధ్యాపక దర్శిని ఉపయోగపడుతుందని డీఈవో తెలిపారు. అనంతరం వివిధ ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు.

అపరాధ రుసుం లేకుండా... పన్ను చెల్లించండి..

31వ తేదీ వరకే అవకాశం : కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరం సంబంధించి 2వ ఆర్థిక సంవత్సరం పన్నులను అపరాధ రుసుం లేకుండా చెల్లించడానికి మరో నాలుగు రోజులే సమయం ఉందని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. డిసెంబర్ 31వ తేదీ లోగా 2023-24 ఆర్థిక సంవత్సరం పన్నులను చెల్లించి అపరాధ రుసుం నుంచి మినహాయింపు పొందాలన్నారు. డిసెంబర్ 31వ తేదీ తర్వాత పన్ను చెల్లించేవారు 12నెలల వడ్డీతో కలిపి పన్ను చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పన్ను బకాయిదారులు సత్వరం పన్ను చెల్లించాలన్నారు. సకాలంలో పన్నులు చెల్లించడం ద్వారా నగరపాలక సమగ్రాభివద్ధికి తమ వంతు తోడ్పాటు అందించాలని కోరారు.

స్పందన భవన నిర్మాణం వేగవంతం చేయాలి

భవన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న డిఆర్‌ఒ, జెడ్పి సీఈఒ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్మిస్తున్న స్పందన భవన నిర్మాణ పనులను బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్, జడ్పీ సీఈఓ పి.ప్రభాకరరెడ్డితో కలసి బుధవారం పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న స్పందన భవన నిర్మాణ పనులను నాణ్యతతో కూడిన మెటీరియల్స్ ఉపయోగించి, త్వరితగతిన పూర్తిచేసి, వినియోగంలోకి తేవాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు, కాంట్రాక్టర్‌ను డిఆర్‌ఓ ఆదేశించారు.

టిడిపి నాయకుడు త్రిలోక్‌కు పరామర్శ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కుప్పం వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడి బెంగుళూరులో చికిత్స పొందుతున్న కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం నాయకుడు త్రిలోక్‌ని బెంగుళూరు నగరంలోని వారి స్వగృహంలో జీజేఎం ట్రస్ట్ అధినేత టిడిపి నాయకులు గురజాల జగన్‌మోహన్ పరామర్శించారు. గురువారం త్రిలోక్ ఇంటికి పరామర్శకు విచ్చేయుచున్న నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

ప్రతి కుటుంబం బాగుండాలన్నదే లక్ష్యం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

2047 నాటికి దేశంలోని 30 లక్షల కుటుంబాలు, 140 కోట్ల జనాభా బాగుండలని, ప్రపంచ దేశాల్లో ముందువరుసలో వుండాలన్నదే భారత ప్రధాని ఆశయమని అడిషనల్ సెక్రెటరీ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పీయూష్ కుమార్ అన్నారు. తిరుపతి జీవకోన సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పీయూష్ కుమార్ ముఖ్య అతిథిగా, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ అతిధిలుగా పాల్గొన్నారు. ముందుగా కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పై ఎగ్జిబిషన్ స్టాల్స్ సందర్శించగా, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రతిజ్ఞను అతిథులతో, సభకు వచ్చిన ప్రజలతో కమిషనర్ హరిత ఐఏఎస్ చేయించారు. పీయూష్ కుమార్ మాట్లాడుతూ అర్హతగల ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ పథకాలు అందించాలన్న ఉద్దేశ్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర దేశవ్యాప్తంగా చేపట్టామని అన్నారు.

ఎస్‌వియు వీసీగా శ్రీకాంత్ రెడ్డి

ప్రజాశక్తి - క్యాంపస్ (తిరుపతి జిల్లా)

శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయ నూతన ఉపకులపతిగా ఆచార్య వి శ్రీకాంత్ రెడ్డిని నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. డాక్టర్ వి.శ్రీకాంత్ రెడ్డి 1992లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సహాయ ఆచార్యులుగా సైకాలజీ డిపార్ట్మెంట్లో చేరారు. తర్వాత అసోసియేషన్ ప్రొఫెసర్, ప్రొఫెసర్‌గా ఉద్యోగోన్నతి పొందారు. శ్రీ వెంకటేశ్వర విద్యాలయానికి పిఆర్‌ఓగా బాధ్యతలు నిర్వహించారు .సైకాలజీ విభాగాధిపతిగా , బి ఓ యస్ చైర్మన్ గా పలు సంవత్సరాలు పనిచేశారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి డీన్ అకడమిక్ అఫైర్స్ గా విజయవంతంగా బాధ్యత నిర్వహించారు .ఆ తర్వాత శ్రీ వెంకటేశ్వర సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా ,ప్రిన్సిపాల్ గా పనిచేశారు. 2021-2022 మధ్య ఎస్ వి యు రెక్టార్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2022 డిసెంబర్లో ఉద్యోగ విరమణ చేసిన వీరిని రాష్ట్ర ఉన్నత విద్యా రెగ్యులేటరీ మానిటరింగ్ కమీషన్ మెంబర్‌గా ఎంపిక చేసింది. ప్రస్తుతం అమరావతిలో ఆ బాధ్యతలు నిర్వహిస్తున్న వారిని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది .శ్రీకాంత్ రెడ్డి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT PUTTUR
I.A. NO. 2653 / 2022, I.A. NO. 2652 / 2022
I.A. NO. 2651 / 2022, O.S. NO. 59 / 2016
Between :
Bodithalupula Chittemma
.....Petitioner/Plaintiff
And
Katarla Subramanyam Reddy and others.
....Respondents/Defendants
NOTICES TO RESPONDENTS NO.7
R6) G. Hemavathi, W/o Gurava Reddy, Hindu, aged about 30 years, Housewife,
R8) G. Kavya, W/o Dilli Babu, Hindu, aged about 24 years, Housewife,
R6 and R8 are residing at Pillarikuppam Village, Marripalli Post, S.R. Puram Mandal, Chittoor Dist.
....Proposed Parties / Defendants No.6 and 8
Please take notices that, the above case was filed by the plaintiff as against you and some others for permanent injunction in the above court and the same is posted on 24.01.2024. Hence you are here by directed to attend before the above court at about 10.30AM. either by person or through Advocate. Otherswise the above case will be decided an exparty.
Hearing : 24-01-2024.
C. Raja Reddy, B.Com., LL.B.,
P. Kumarvel, B.Com., LL.B.,
Advocates Puttur.